ప్రజాశక్తి

మంగళవారం 07 మే 2024 8 పేజీలు



కర్నూలు



నంద్యాల

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

- మోసం చేయడంలో మోడీ, జగన్, బాబు పోటీ
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్/క్రైం

ప్రజలను మోసం చేయడంలో మోడీ, జగన్, బాబు పోటీ పడుతున్నారని, ఎన్నికల్లో ఆ ముగ్గురిని ఓడించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబి పిలుపునిచ్చారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పాణ్యం నియోజకవర్గం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద సోమవారం సాయంత్రం సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఎంఏ బేబీ మాట్లాడుతూ మోడీ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. ఈ ఎన్నికల్లో దేశంలో మోడీని రాష్ట్రంలో జగన్ ని గద్దె దించడం మన కర్తవమని, ఇండియా వేదికకు ఓటు వేయడం ద్వారానే అది సాధ్యమని తెలిపారు. పాణ్యం అసెంబ్లీ, నంద్యాల పార్లమెంట్ స్థానాలకు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ మాట్లాడుతూ అబద్ధాలు చెప్పడంలో బాబు, జగన్ పోటీ పడుతున్నారన్నారు. రాష్ట్రంలో సమస్యల గురించి మాట్లాడటం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం, ప్రజల ఐక్యతను కాపాడటం కోసం మోడీ ప్రభుత్వాన్ని గద్దించాలన్నారు. దొంగలు ఎమ్మెల్యే అయితే కొల్లగొట్టడం తప్ప మరోటి ఉండదని, ప్రజల పక్షాన పోరాడే సిపిఎంను గెలిపించాలని కోరారు. సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కల్లూరు ప్రాంతం అభివద్ధి చెందిందని, రెండు రోజులకోసారి నీళ్ల వస్తున్నాయి అంటే అది సిపిఎం కషి అని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జగన్నాథం మాట్లాడుతూ ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైన ఎన్నికలని, దేశానికి మోడీ ఒక నియంతలా తయారయ్యాడన్నారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడకుండా చేస్తున్నారన్నారు. విమర్శించే వాళ్ళందరినీ జైలులో పెడుతున్నారని, తిరిగి ఎన్నికలు జరుగుతాయని నమ్మకం లేదని తెలిపారు. మోడీ పదేళ్ల పాలనలో జగన్ ఐదేళ్ల పాలనరో ఎవరైనా అభివద్ధి చెందారా అని ప్రశ్నించారు. మోడీతో జతకట్టిన చంద్రబాబు కూటమిని నియంత వైసిపిని వార్త 3లో



సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, వేదికపై ఎంఏ బేబి, గౌస్‌దేశాయ్, లక్ష్మీనరసింహయాదవ్, రాంభూపల్, జగన్నాథం

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

- మొదటిరోజు 6,024 ఓట్లు పోలింగ్
- దరఖాస్తు చేసుకోలేని వారికి మరోసారి అవకాశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు లో ప్రారంభమైంది. ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినటువంటి ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు కలిగిన ఉద్యోగస్తులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంకొంత మంది ఉద్యోగులు ఓటు హక్కు లేని ఉద్యోగస్తులు దరఖాస్తు చేసుకున్నందుకు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఫారం 12 ద్వారా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు దరఖాస్తు చేసుకుంటే వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్లు దాదాపుగా 20,351 ఉండగా, మొదటి రోజు 6024 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం మొత్తం 29.60 శాతంగా నమోదు అయ్యింది. ఇంకా మంగళ, బుధవారాల్లో కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉంది.

నియోజకవర్గం	పోలైన పోస్టల్ బ్యాలెట్లు
కర్నూలు	1093
కోడుమూరు	806
పత్తికొండ	573
ఎమ్మిగనూరు	1120
మంత్రాలయం	226
ఆదోని	611
ఆలూరు	373
పాణ్యం	1223



పొరపాట్లకు తావివ్వొద్దు

- ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వహించండి
- స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్‌మోహన్ మిశ్రా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్


ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతతో ఎన్నికల విధులను నిర్వహించాలని స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల నిర్వహణపై జనరల్ అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్‌లతో కలిసి స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా సమావేశం నిర్వహించారు. రామ్ మోహన్ మిశ్రా మాట్లాడుతూ భద్రతా పరంగా తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. చెక్‌పోస్టులలో విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల టీమ్‌లకు వాష్‌రూమ్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు...ఇవిఎం కమిషనింగ్ పనులు ఏ విధంగా జరిగాయి? పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు ఏ విధంగా కల్పించారు? వెబ్ కాస్టింగ్ ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు?? ఇప్పటివరకు ఎంత నగదును, లిక్కర్, బంగారం సీజ్ చేశారు?? బైండోవర్ కేసులు ఎన్ని నమోదు చేశారు??తదితర వివరాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ఈ సందర్భంగా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ కలెక్టర్‌ను అభినందించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కర్నూలు జిల్లాలో మొత్తం 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 2204 పోలింగ్ కేంద్రాలు (ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలలో కలిపి) ఉన్నాయన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలలో లేఅవుట్ ప్లాన్ కూడా సిద్ధం చేసుకున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. వయో వృద్ధులు, వికలాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. 1096 లొకేషన్ లలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు కనీసం 1 వీల్ చైర్ ఏర్పాటు చేశామని 1 లొకేషన్‌లో రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట 2 వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రెయిలీ ఓటర్ స్లిప్‌లు ఈరోజు జిల్లాకు రానున్నాయని, వాటిని కూడా వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్నూలు జిల్లాలో 20 లక్షల 54 వేల 563 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 10 లక్షల 13 వేల 794 మంది, స్త్రీలు 10 లక్షల 40 వేల 451 మంది, ట్రాన్స్ జెండర్లు 318 మంది ఉన్నారన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లు కర్నూలు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ స్లిప్ లు 20 లక్షల 54 వేల 563 ప్రింట్ అయ్యాయని ఇప్పటివరకు 15 లక్షల 94 వేల 536 పంపిణీ చేశామని, పెండింగ్ లో ఉన్న 4 లక్షల 58 వేల 941 ఓటర్ స్లిప్ లు రేపటి లోపు పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, పోలీసు పరిశీలకులు ఉమేష్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆర్‌ఆర్ఎన్.శుక్లా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహన్‌మిశ్రా

పరిశ్రమల స్థాపనకు కృషి

- నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తాం
- ప్రజాగళం సభలో చంద్రబాబు
- భూ కబ్జాదారు కాటసానికి బుద్ధి చెప్పండి
- గౌరు చరిత, బైరెడ్డి శబరి



అభివాదం చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

హంద్రీనీవా కాలువ ద్వారా ఓర్వకల్లు మండలానికి నీరు సరఫరా చేసి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సోమవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. కల్లూరు అర్బన్ వార్త 3లో

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. సోమవారం మాజీ ఎంపిపి భీమలింగప్ప చౌదరి బంధువులు వైకుంఠం మల్లికార్జున చౌదరి ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి సమక్షంలో రావూరి శివన్న, ధనుంజయ, రమేష్, వెంకటేష్, సురేష్, బెల్లం శ్రీరాములు, రాజన్ రెడ్డితో పాటు మరో 25 కుటుంబాలు వైసిపిలో చేరాయి. హాలహర్వి మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దాదాపు 70 మంది యువత మారేచప్ప గారి వీరేశప్ప, గూళ్యం ఎల్లప్ప ఆధ్వర్యంలో వైసిపిలో చేరాయి. వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, బెల్డోన సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, మసాలా పద్మజ, కోనంకి మోహన్, కోటిరెడ్డి, రఘు ప్రసాద్ రెడ్డి, జనార్ధన్ నాయుడు, సేనాపతి, శ్రీరాములు పాల్గొన్నారు.

ఏరూరు, తిమ్మాపురంలో ప్రచారం

ఏరూరు గ్రామంలో సర్పంచి వెంకటలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సతీమణి రామాంజనమ్మ, మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, మండల యూత్ నాయకులు కొండ పెద్దన్న, కో కన్వీనర్ సత్తిరెడ్డి, నేమకల్లు సర్పంచి ప్రేమ్ కుమార్ ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు హేమంత్, నాగేంద్ర, జయన్న, లాలూ స్వామి, లింగన్న, కొండ రామాంజనేయులు, వెంకటేశులు, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


వైసిపిలోకి ఆహ్వానిస్తున్న విరుపాక్షి, వైకుంఠం మల్లికార్జున చౌదరి

బాలనాగిరెడ్డి గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం స్థానిక రామచంద్ర నగర్ కాలనీలో ఎమ్మెల్యే కోడళ్లు వై.అనూషారెడ్డి, కుమారి రెడ్డి, కూతురు ప్రియాంక రెడ్డి ఇంటింటికీ తిరిగి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఎంపిటిసి వెంకటేష్, నాయకులు జనార్ధన్ రెడ్డి, పెట్రోలు బంకు శ్రీనివాస్, బొంబాయి శివ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఓటర్లను ప్రభావితం చేస్తే చర్యలు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఓటర్లను ప్రభావం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 2,371 ందికి గాను 1,090 మంది ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేస్తున్న ఉద్యోగులను ప్రభావితం చేసే వైసిపి నాయకులపై ఆర్‌ఒకు ఫిర్యాదు చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY** S/o Sri. CHINNA USEN REDDY, Aged about 75 years, Resident of House No: 3-548, Ramapuram Village, Owk Mandal, Nandyal District, Andhra Pradesh - 518 122,.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Parliament General Elections -2024**

Name of Constituency : **17- Nandyal Parliament Constituency**

I, **IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY** S/o Sri. CHINNA USEN REDDY, (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	JUDICIAL FIRST CLASS MAGISTRATE BANAGANAPALLI	CC NO.70/2018 and is pending	Charges not framed	Sec.420- cheating and dishonestly inducing delivery of Property Sec.468 - forgery for the purpose of cheating Sec.506- punishment for criminal intimidation

IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY
17- Nandyal Parliament Constituency

టిడిపిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి- దేవనకొండ

టిడిపి కర్నూలు ఎంపీ, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థులు కురువ నాగరాజు, వీరభద్ర గౌడ్‌ను గెలిపించాలని టిడిపి నాయకులు సోమవారం కోటకొండ గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. టిడిపి గ్రామ నాయకులు చిట్యాల రామాంజనేయులు, మల్లెపల్లి సుంకన్న, రంగడు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, ఉచ్చీరప్ప, కప్పట్రాళ్ల మల్లికార్జున ఇంటింటి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. సర్పంచులు భాస్కర్, మహేశ్వర రెడ్డి, ఎంపిటిసి తిమ్మప్ప, టిడిపి నాయకులు రామదాస్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, రాజగోపాల్ గౌడ్, జనసేన నాయకులు జగదీష్, వీరేష్, బడేసాబ్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ

గ్రామగ్రామాన టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఆలూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామ గ్రామాన టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం మనేకుర్తి గ్రామంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి టిడిపి మేనిఫెస్టోను, బ్యాలెట్ నమూనాను చూపించి వివరించారు. గత టిడిపి హయాంలో ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో ఉపాధి కూలీలకు మజ్జిగ, గడ్డ పార, పని దూరం ఉంటే ప్రయాణ చార్జీలు, పని ప్రదేశంలో టార్పాన్లు అందేవన్నారు. వైసిపి హయాంలో ఏవీ అందడం లేదని తెలిపారు. చేసిన పనికి నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. టిడిపి మళ్లీ రావాలంటే రాబోయే ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, కర్నూలు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బంగి దేవేంద్ర, అల్లప్ప, దాదావలీ, పి.దేవేంద్ర, ఎల్లప్ప, నారాయణ, రమేష్, బాలు పాల్గొన్నారు.


టిడిపి మేనిఫెస్టోను కూలీలకు వివరిస్తున్న మనేకుర్తి రాజశేఖర్

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases

As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.) Name of the Address of Candidate : **KATASANI RAMI REDDY** S/o Katasani Obula Reddy House No. 8-109-A Near LIC Office, Banaganapalle (Town & Mandal) Nandyal District-518124, Andhra Pradesh

Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **140-BANAGANAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, KATASANI RAMI REDDY a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

SL. No	Case No and Dated	Status of the Case(s)	Sections of the concerned and brief description of offence(s)
1	Crime No. 86/2019 Of Banaganapalle Police Station, Nandyal District	No charge sheet as the case is mistake of Law	U/sec.188 of IPC (disobedience of order duly promulgated by a public servant
2.	Crime No.148/2018 of Banaganapalle Police Nandyal District	Bind over case	U/sec 151 of Cr.P,C (arrest to prevent the commission Station, of cognizable offence)
3.	Crime No. 209/2018 of Banaganapalle Police Station, Nandyal District	Bind over case	U/sec 151 of Cr.P.C (arrest to prevent the commission of cognizable offence)
4.	Crime No. 142/2013 of Banaganapalle Police Station, Nandyal District	No charge sheet as the case is mistake of fact	U/sec 309 of IPC (whoever attempts to commit suicide and does any act towards the commission of such offence
5.	Crime No. 288/2012 of K.R. Puram Police Station, Bengalore, Karnataka	Additional charge sheet is filed on the file of X A.C.M.M, Bengalore, The case quashed by the High court of Karnataka, Benagalore in Criminal Petition No. 8604/2016	U/secs 143, 324, 348 r/w 149 of IPC (punishment for unlawful assembly, causing hurt and wrongful confinement)
6.	Crime 192/2009 of Banaganapalle Police Station, Nandyal District	No charge sheet as the case is action dropped	U/sec 309 of IPC (whoever attempts to commitsuicide and does any act to wards the commission of such offence)
7.	Crime No. 59/2003 of Banaganapalle Police Station, Nandyal District	No charge sheet as the case is action dropped	U/see 5 (a) expl, sa The case is Station, Nandyal District

Sd/ KATASANI RAMI REDDY
140-BANAGANAPALLE CONSTITUENCY

పరిశ్రమల స్థాపనకు కృషి

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా ప్రతిరోజు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కెజిఎఫ్ సినిమా లాగా ఇక్కడ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్ని రకాల భూములు కబ్జా చేస్తున్నాడని విమర్శించారు. కల్లూరు అర్బన్ 524 సర్వే నెంబర్ లోని వక్ఫ్ బోర్డు భూమిని, గజ్జలకొండలో అక్రమ గ్రావెల్‌ను తరలించడంతోపాటు జగన్నాథ గట్టు భూములు తారకేశ్వర స్వామిభూమి జర్నలిస్టు స్థలాలను కబ్జా చేసిన ఘనత కాటసానికే దక్కిందన్నారు. కాటసాని అక్రమాలను వెలికి తీసి ప్రచురిస్తే ఈనాడు దినపత్రిక కార్యాలయంపై దాడులు చేయించి భయభ్రాంతులకు గురిచేసిన చరిత్ర వైసిపి నాయకులు అదే అన్నారు. ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌ను అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అందుకోసమే గత పాలనలో ఓర్వకల్లును పరిశ్రమలహబుగా ప్రారంభించి ఎన్నో పరిశ్రమలకు భూములు కేటాయించామన్నారు. పరిశ్రమల అభివద్ధికి జాతీయ రహదారికి పక్కనే ఎయిర్‌పోర్టు నిర్మించానని తెలిపారు. రాబోయేది టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వైసిపికి ఒకసారి అవకాశం ఇచ్చి తప్పు చేశారని మరోసారి అవకాశం ఇచ్చి తప్పు చేయవద్దని టిడిపి పాణ్యం అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ చెన్నమ్మ సర్కిల్ వద్ద ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితరెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని కబ్జా చేసి ఇల్లు నిర్మాణానికి వినియోగించుకున్నాడని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. 2009 నుంచి ఇప్పటివరకు అనేక ప్రభుత్వ పట్టా భూములను కబ్జా చేసిన చరిత్ర కాటసానికే దక్కుతుందని అన్నారు. కల్లూరు అర్బన్‌లో ఎదురవుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. గోరుకల్ రిజర్వాయర్‌కు కొద్దిపాటి మరమ్మతు పనులు చేయకుండా వదిలేయడంతో నీటి నిల్వలు లేకుండా పోయాయని అన్నారు. అలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిపోవడంతో నీటిని నిల్వ చేయడం సాధ్యపడలేదని అన్నారు. వెలగమాన్ డ్యాం ఎస్కేప్ ఛానల్ పూర్తి కాకపోవడంతో కెసి కెనాల్ చివరి ఆయకట్టు రైతులకు నీరు లేదన్నారు. ఓర్వకల్ మండలంలో చంద్రబాబు నాయుడు పరిశ్రమల హబ్ తీసుకువస్తే వైసిపి ప్రభుత్వం వాటి అభివృద్ధిని పట్టించుకోకుండా పరిశ్రమలను రాకుండా తన్ని తరిమేసిందని విమర్శించారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలంటే చంద్రబాబు నాయుడుని మళ్లీ సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, జనసేన నాయకులు చింత సురేష్ బాబు బిజెపి నాయకులు జిఎస్.నాగరాజు, టిడిపి అబ్జర్వర్ వైకుంఠం చౌదరి యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, డి.రామాంజనేయులు, కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల, మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి

226 మందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు

ప్రజాశక్తి- మంత్రాలయం

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం, కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ తెలిపారు. సోమవారం మురళీ, ఎరిషావలీ ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న మొత్తం 720 మంది సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు ఆర్‌ఒ ఎ.మురళీ తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 6, 7, 8న పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరామని, మొదటి రోజు 226 మంది ఉద్యోగులు ఓటుహక్కును వినియోగించుకున్నారని చెప్పారు. అలాగూ 85 ఏళ్లు పైబడిన వారికి, నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఇళ్ల వద్దకు పంపించామని తెలిపారు. 218 మందిలో 41 మంది ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. 478 పోలింగ్ సిబ్బంది ఓటర్లు, 78 హోం ఓటింగ్ ఓటర్లు, 49 అత్యవసర సర్వీసు ఉద్యోగులు ఓటర్లు ఉన్నారని తెలిపారు. **ఆలూరు** నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు మొత్తం 1,154 మంది ఓటర్లు ఉండగా 312 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. హోం ఓటింగ్ 228 మందిలో 143 మంది ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.



మంత్రాలయంలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్న అధికారులు



ఆలూరులో పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్న అధికారులు

టిడిపి అభ్యర్థి బీవీని గెలిపించండి

- జనసేన ఇన్‌ఛార్జీ రేఖాగౌడ్

ప్రజాశక్తి -గోనెగండ్ల

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డిని గెలిపించాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి రేఖాగౌడ్ కోరారు. సోమవారం గోనెగండ్లలో బస్టాండ్, మెట్టీవీధి, బీసీ కాలనీ, సంత మార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డికి, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, జనసేన నాయకులు గానిగ బాష, మాలిక్ బాష, సుభాన్, ఖాసీం, మాజీ సర్పంచులు రహుమతుల్లా, రంగముని, బేతాళ బడేసా, రమేష్ నాయుడు, రంగస్వామి నాయుడు, అక్బర్, ఎస్ఎన్.మాబువలీ, బిజెపి నాయకులు గద్వాల రవి, మల్లికార్జున, భీమా నాయుడు, గఫూర్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న రేఖా గౌడ్

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి...

ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

భూకబ్జాదారులను ఇంటికి పంపండి

- నంద్యాల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహా యాదవ్

పాణ్యం నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఇంటికి సాగనంపాలని నంద్యాల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. పత్తి రైతులను మోసగించి డబ్బులు సంపాదించినటువంటి వ్యక్తి నంద్యాల పార్లమెంటు అధికార పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. ఐదేళ్లపాటు పార్లమెంట్లో ఒక్క సమస్య కూడా నియోజకవర్గంలో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. పదేళ్లపాటు పరిపాలించినటువంటి మోడీ రాష్ట్రానికి ఏమి చేసింది లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధన తో పాటు ఇతర విభజన హామీల అమలుకు కషి చేస్తానని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పట్టించుకోలేదన్నారు. ప్రధానమంత్రిని అనేకసార్లు కలిసిన జగన్ మోహన్ రెడ్డి కేవలం తన కేసుల్లో నుండి బయటపడేందుకే కలిశారు కానీ రాష్ట్ర ప్రయోజనాలకు కాదన్నారు. రాష్ట్ర అభివద్ధికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఆశీర్వదించండి..అభివద్ధి చేస్తాం

- పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్

తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పాణ్యంను అభివద్ధి చేస్తామని పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో ఏ మండలం వెళ్లినా తాగడానికి నీళ్లు లేని పరిస్థితి నెలకొందన్నారు. అలగనూరు రిజర్వాయర్ గండి పూడిస్తే 60 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఆ పని చేయడం లేదని తెలిపారు. కబ్జాల పైన కన్ను పెట్టి ప్రజలను దోచుకోవడానికి ఉన్నారా అని పాలకులను ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ హబ్‌లో ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. పోరాటం చేసి మూతపడ్డ పరిశ్రమలు తెరిపిస్తామని హామీ ఇచ్చారు. జిందాల్‌కు భూములు ఇచ్చిన వారికి ఇప్పటికి పరిహారం అందలేదని, ఎమ్మెల్యేలుగా ఉన్నవారు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 32 వేల ఇల్లు పేదలకు ఇప్పించిన చరిత్ర సిపిఎందని అన్నారు. సిపిఎం ను గెలిపిస్తే జగన్నాథ గట్టును మంచి కాలనీగా అభివృద్ధి చేస్తామన్నారు. మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కబ్జాకోరులు తిష్ట వేసి కూర్చున్నారని, కబ్జాకోర్లను తరిమికొడితేనే నగరం బాగుపడుతుందని, కబ్జా కోర్ల నుంచి ప్రజలను కాపాడుతామని అన్నారు. ఐసిపికి టిడిపికి ఎవరికి ఓటు వేసినా బిజెపికి ఓటేసినట్లే అని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని రక్షించుకోవడం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. జగన్ మద్దని శాతం అని చెప్పి మోసం చేశారన్నారు. మహిళలకు రక్షణ కావాలంటే ఇండియా వేదిక గెలవాలని తెలిపారు. సిపిఎం ను గెలిపిస్తే అభివద్ధి చేస్తామని సమస్యల పరిష్కారం కోసం ముందుంటామని అన్నారు. సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకష్ణ, బి రామాంజనేయులు, జి. రామకష్ణ, కెవి. నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.అలివేలు, అంజిబాబు, డిసిసి నాయకులు అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ నాయకులు సుందర్ రవికుమార్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు రాజశేఖర్, మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిర్మల



మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్



మాట్లాడుతున్న జగన్నాథం

సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లు సంక్షేమం, అభివృద్ధితో కళకళలాడుతుందని, ఈ పథకాలు నిరుపేదలకు ఒక వరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తెలిపారు. సోమవారం మండల క్లస్టర్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో దౌల్తాపురం, నంచర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరభద్ర గౌడ్‌కు దౌల్తాపురం, నంచర్ల గ్రామాల టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ పూలమాల, శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కు, ఎంపీ అభ్యర్థి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి ఇన్‌ఛార్జి మల్లికార్జున గౌడ్, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, ఎంపిటిసి రజిని, సర్పంచి పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య, పాముల సన్నప్ప, అంపయ్య, శివలింగ, సురేష్, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్, భాస్కర్, చంద్రారెడ్డి, పోతురాజు రాముడు, సతీష్, శీన, బిల్డోన గోవిందు, మిరపకాయల చంద్ర, మేకల రామాంజిని, సంగాల భాస్కర్, నాగిరెడ్డి, బోగేష్, హనుమన్న, భాస్కర్, ఓబయ్య, రాంబాబు, పులికొండ, నాగరాజు పాల్గొన్నారు.



మహిళలకు పథకాలను వివరిస్తున్న వీరభద్ర గౌడ్

తల్లి గెలుపు కోసం తనయుని ప్రచారం

ప్రజాశక్తి - నందవరం



ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక గెలుపు కోసం తనయుడు బుట్టా ప్రతుల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. సోమవారం నంద వరంలో వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకకు, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మండలంలోని కనకవీడు గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపిపి నడిపి షేక్ సాహెబ్, సర్పంచి మద్దేశ్వరి, నాయకులు డీలర్ తిమ్మప్ప, వెంకట రాముడు, స్వామి దాసు, బడెప్ప, తిక్కన్న, శివన్న, ఆనంద్, పెద్ద ఈరన్న, సరాయి ఈరన్న, నరసింహులు పాల్గొన్నారు.

వైసిపితోనే పేదల సంక్షేమం

- బుట్టా సాహితీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పేదల సంక్షేమం వైసిపితోనే సాధ్యమని వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితీ తెలిపారు. సోమవారం పట్టణం లోని 26వ వార్డు (వార్డు కౌన్సిలర్ నీలకంఠ)లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా సాహితీ

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
ఏం న్యాయం చేశావ్

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - నందవరం



మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బీవీ

అధికారంలో రాక ముందు 'నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు' అన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని పథకాలను ఎత్తేశారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పొనకలదిన్నె, టి.సోమలగూడూరు గ్రామాల్లో 'మన బీవీ.. మన ఊరులో' భాగంగా ఎన్నికల రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోని రైతుకు సాగునీరు అందించడం తన తండ్రి బీవీ.మోహన్ రెడ్డి చిరకాల కోరిక అని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా రివర్ బెండర్‌తో నిధులను మంజూరు చేయిస్తే, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఎర్రకోట రివర్స్ టెండరింగ్‌తో వెనక్కి పంపారని చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రతి ఊరు తాగు, సాగునీటితో ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసి సాగు, తాగునీటికి శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. టిడిపి సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శాంతమ్మ, గురురాజ్ దేశాయ్, ఖాసీం వలీ, శ్రీనివాస్ రెడ్డి, చిన్న రాముడు, లక్ష్మి కాంత్, శ్రీరాములు, గోపాల్ రెడ్డి, రామలింగ రెడ్డి, చంద్ర, మునెప్ప, వెంకటారాముడు, పెద్ద రాముడు, సుంకన్న, మహబూబా బాషా, ఆనంద్ పాల్గొన్నారు.

టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు



మాట్లాడుతున్న నాయకులు

నియోజకవర్గంలో టిడిపి, వైసిపికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి, వైసిపిలు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. సాగు, తాగునీరు, రోడ్ల సమస్య ఎక్కడా పరిష్కరించలేదన్నారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ దొరకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ దొర

ప్రజాశక్తి - కోసిగి

రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్.మురళీకృష్ణ దొర తెలిపారు. సోమవారం స్థానిక 8, 9వ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాల వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మతతత్వ పార్టీ బిజెపికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో రాజ్యాంగం అంతమవుతుందన్నారు. వైసిపికి ఓటు వేస్తే రాష్ట్రంలో భూకబ్జాలు, ఇసుక మాఫియా పెట్రేగిపోతాయని తెలిపారు. మిత్రపక్షాలైన సిపిఎం, సిపిఐతో ఇండియా వేదిక జతకట్టి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులు కాంగ్రెస్ వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధికి, గెలుపునకు కృషి చేస్తారన్నారు. నాయకులు శ్రీనివాస దొర, కె.రాముడు, గోపాల్, వీరేష్, మల్లయ్య, తిక్కన్న, రాముడు, వీరేష్, రాజు, వీరేష్, రుక్మిణి దేవి, భాగ్యశ్రీ, లలితమ్మ, నీలిమ, విజయలక్ష్మి, లలిత, రాజశేఖర్, శీను, సురేష్, సతీష్, శివ, వెంకటేష్ పాల్గొన్నారు.

హోళగుంద : ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఆరకట్ల నవీన్ కిషోర్‌ను గెలిపించాలని నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మారెప్ప, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రామాంజిని, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం నాయకులు కృష్ణలు మండలంలోని ఇంగళహాళ్, వన్నూరు, ఎమ్‌డి.హళ్ళి, గొనేహాల్ గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి హసన్ బాషా, వెంకన్న, అశోక్, యూసుఫ్, మహిళా సంఘం (సిపిఐ) నాయకులు వనజమ్మ, భూలక్ష్మి, బసమ్మ, పెద్ద మల్లమ్మ, మీనాక్షి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

Annexure-27
FORMAT C-1
Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **YERRAGUDI MADHU KRISHNA**, Krishnagiri Village, Banaganapalli Mandal, Nandyal District. Andhra Pradesh

Political Party : **Independent**

Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**

Name of the Constituency : **140 - Banaganapalle Assembly Constituency**

I, **YERRAGUDI MADHU KRISHNA** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL. No	Name of the Court	Case No. & Dated	Status of Case(s)	Sections of the concerned and brief description of offence(s)
1.	IV Spl Court or SC/ST Cases - Cum VI Adj Court Kurnool.	SC/ST No. 74/2021 FIR No. 497/2020	Case is Pending	U/S 506, 509 IPCS & 3(1)(8)(5) of SC/ST (POA) Ammindment Act 2015

Sd/ YERRAGUDI MADHU KRISHNA
140 - Banaganapalle Assembly Constituency

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** S/o Shiwarama KrishnaReddy alias Guvvala Sivaramakrishna Reddddy, aged about 43 years, Resident of House No: 1/65, pottipadu Village, koilakuntla Mandal, Nandyal District, Andhra Pradesh - 518134,.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Assembly General Elections -2024**

Name of Constituency: **140-Banaganapalle Assembly Constituency**

I, **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Executive Magistrate Koilakuntla	Cr No.24/2023, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P.	No charge sheet as it is bindover case and is pending.	U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility.
2.	JFCM, Koilakuntla	CC No. 130/2023 and is pending	Pending	U/ Sec 341, 353 r/w 34 IPC wrongfully restrains, Criminal force to deter a public servant from discharge of his duty
3.	JFCM, Koilakuntla	PT vide STC No. 273/2022, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P.	Pending	U/Sec 9(1) APG (Gambling) Act Found gaming or reasonably suspected to be gaming in any public street
4.	Sub Divisional Executive Magistrate cum RDO, Nandyal	M.C. No.01/2021 dated on 23.09.2021 by the RDO Nandyal	Pending	U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility.

Sd/- SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY
140-Banaganapalle Assembly Constituency


మోడీ చేతిలో చంద్రబాబు, జగన్ కీలు బొమ్మలు

పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి

రోడ్ షోలో పత్తికొండ సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య, కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్

ప్రజాశక్తి-పత్తికొండ

ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డికీలుబొమ్మలని పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి, సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య , సిపిఎం నాయకులు దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ, ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు రోడ్డు షో నిర్వహించారు. రోడ్డు షో ముందు భాగంలో మహిళలు కంకి కొడవలి గుర్తుతో ఉన్న ఎర్రటి గొడుగులతో ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గొరవయ్యల నృత్య ప్రదర్శన, డప్పు వాయిద్యాలు, బీరప్ప డోల్, ప్రజానాట్యమండలి గేయాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాలుగు స్తంభాల కూడలి దగ్గర ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో టిడిపి, వైసిపిలను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ధర్మానికి– అధర్మానికి జరుగుతున్న ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణాలు రూ.రెండు లక్షలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ఇల్లు లేని వారికి రూ.ఐదు లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపడుతామన్నారు. వృద్ధులకు, వితంతువులకు రూ.4వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ నేరుగా ఒకటవ తేదీనే ఇంటి దగ్గరికే అందిస్తామన్నారు. రాష్ట్రానికి



పత్తికొండ రోడ్డుషోలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రత్యేక హోదా, వెనుకబడ్డ ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు. పెండింగ్ లోఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందిస్తామని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కేజీటు పీజీవరకు ఉచిత విద్యా సదుపాయం కల్పిస్తామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా ఉద్యమాలు చేస్తున్న ఉద్యమ నాయకుడు రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు ఒక ఓటు, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఒక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, నక్కిలెనిన్బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, డి.రాజా సాహెబ్, మద్దిలేటిశెట్టి, రంగన్న, కారుమంచి, చంద్రశేఖర్, విరుపాక్షి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరు

ప్రజాశక్తి-సి బెళగల్



రాష్ట్రంలో పెరుగుతున్న ఆదరణ బట్టి ఈ ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్రెడ్డి, కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పలుకుదొడ్డి, సంఘాల, తిమ్మందొడ్డి, చింతమాను పల్లి గ్రామాల్లో మండల నాయకుల, కార్యకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. నాయకులకు ఘనంగా స్వాగతం పలికి ఇంటింటా ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే అవినీతికి తావు ఉండదని, వైసిపిని చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ఆళ్లగడ్డ కాంగ్రెస్ అడ్డా : హుస్సేన్ బాషా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ కాంగ్రెస్ అడ్డా అని, ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగరవేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 కుటుంబాలు బరగొడ్ల హుస్సేన్ బాష సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. బరగొడ్ల హుస్సేన్ బాషా, అబూబకార్, అహమ్మద్, గౌస్మొద్దీన్, మహమ్మద్ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే 9 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలిస్తున్నాయని, ఈసారి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ వారికి అవకాశం ఇచ్చిందని, కాంగ్రెస్ గుర్తు హస్తంకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, డీసీసీ కార్యదర్శి మహబూబ్ బాష, సిరివెళ్ల మండల అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీ నరసింహుడు, రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, సిరివెళ్ల కన్వీనర్ సలీం భాష, ఖాజా హుస్సేన్, మాలికు, సత్తారు, అబ్దుల్ పాల్గొన్నారు.



మంత్రాలయంలో మళ్లీ వైసిపి జెండా

- వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయంలో మళ్లీ వైసిపి జెండా ఎగరబోతుందని వైసిపి నాయకులు చెన్నప్ప ధని, బసవ ప్రభు, సిద్ధన్న గౌడ్, దర్గా, సాధిక్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, వై.బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు వైసిపి పార్టీని గెలిపిస్తాయని తెలిపారు. తుంగభద్ర నది జలాలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు అందిస్తున్న ఘనత బాలనాగిరెడ్డికి దక్కుతుందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, మంత్రాలయం అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచి చిన్న ఈరన్న, పంప పాల్గొన్నారు.


వైసిపి నేతలు విస్తృత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని కర్నూలు రోడ్డు బైరెడ్డి నగర్ 15, 19, 29 వార్డులలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి మద్దతుగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మళ్ళీ వైసిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్సూర్, కౌన్సిలర్ కె.క్రిష్ణవేణమ్మ, బ్రహ్మయ్య ఆచారి, పట్టణ అధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్ర రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కౌన్సిలర్ అబ్దుల్ హమీద్, అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, కాటెపోగు చిన్న, అల్లురి క్రిష్ణ, లాలు ప్రసాద్, ఆర్ట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల** : మండలంలోని ప్రాతకోట గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోదరుడు బైరెడ్డి శివారెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. నందికొట్కూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధారా సుధీర్ను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, వైసిపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** వైసిపి శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, అబ్జర్వర్ ప్రస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో వైసిపి నాయకులు

వైసిపి పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామకృష్ణాపురం, పలుకూరు, తిమ్మాపురం, జిల్లెల్ల గ్రామాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగాపోచ బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడే వారికే ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో సైతం అభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, రామకృష్ణాపురం నాగేంద్ర, రవి, జిల్లెల్ల శంకర్ రెడ్డి, శివరామిరెడ్డి, పల్లె సురేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు మంగ వరపు లక్ష్మీదేవి, సర్పంచ్ అల్లే సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

మంచి ఎవరు చేశారో ఆలోచించండి : ఎమ్మెల్యే

రజకులకు మంచి ఎవరు చేశారో ఆలోచించి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 13న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అల్వకొండ మద్దిలేటి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరిక : పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో మండలంలోని జంబులదిన్నె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు శ్రీకాంత్, మహేంద్ర, సుధాకర్‌లు ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరారు. కార్యక్రమంలో తమ్మడపల్లె సర్పంచి వెంకట రామిరెడ్డి, జంబులదిన్నె వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే క్రిష్ణగిరి మాజీ ఉపసర్పంచ్ తిమ్మారెడ్డి, తిరుపాల్, యాగంటి, తిమ్మరాజు, కృష్ణయ్య, బాలకృష్ణ, ప్రసాద్, బాలరాజు, ముత్యాలమ్మ చాకలి నాగలక్ష్మిలు టిడిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు.

అభివృద్ధి చేసే వారికి ఓట్లు వేయండి : కాటసాని జయమ్మ

అభివృద్ధి చేసే వారికి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని సిండికేట్ బ్యాంకు రోడ్డు, జుమ్మా మసీదు ఏరియా, పాత బస్టాండ్ ఏరియా, దాసరి వీధి, రంగరాజువీధి, పాంచ్ కమాన్ మజీద్ ఏరియాలలో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కాటసాని జయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తమ్ముడు తండ్రి పేరు చెడగొడుతున్నాడు : మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - వెలుగోడు

తమ్ముడు బుడ్డా శేషారెడ్డి తప్పుడు నాయకులతో చేరి తన తండ్రి పేరు చెడగొడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మండలంలోని మోత్కూరు, మాధవరం, బోయరేవుల గ్రామాలలో ఆయన రోడ్ షో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోత్కురులో మాజీ ఎమ్మెల్యే బుడ్డా బుడ్డా రాజశేఖర్ రెడ్డికి రామానాయుడు, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తమ్ముడు బుడ్డా శేషారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కావాలంటే తను మద్దతు అన్ని వేళల ఉంటుందని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజలను తన కుటుంబం సొంత మనుషుల లెక్క భావిస్తుందన్నారు. అటువంటి కుటుంబాన్ని తమ్ముడు పక్కన పెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ప్రజల భూములు లాక్కోవడానికి మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారని, వాళ్ళను నమ్మి మోసపోవద్దన్నారు. మోసం చేయడానికి తన తమ్మునితో పాటు మరి కొంత మంది వస్తున్నారని, వారిని తరిమికొట్టాలన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : బిసి రామనాథరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సోదరుడు, టిడిపి నియోజకవర్గ నాయకులు బిసి రామనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్ల పట్టణ సమీపంలో ఉపాధి కూలీల వద్దకు ఆయన వెళ్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తులకు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేదలకు అందించే పథకాల గురించి కూలీలకు వివరించారు. ప్రజలకు మంచి చేసేవారు ఎవరో ఆలోచించుకుని ఓటు వేయాలని కోరారు. తాము ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని, అందరూ టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న బీసీ రామనాథరెడ్డి

వైసిపి పాలనలో ప్రజలపై ఆర్థిక భారం

కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్
- అశోక్‌నగర్లో 44, 45, 46 వార్డుల వారితో సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలపై ఆర్థిక భారం పెరిగిపోయిందని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని అశోక్ నగర్లో 44, 45, 46 వార్డుల ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్‌తో పాటు టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్లుగా తనకు కర్నూలు ప్రజలతో అనుబంధం ఉందన్నారు. ఇక్కడి సమస్యలను దగ్గర నుండి చూశానని, ఎమ్మెల్యేగా గెలిచి వీటిని పరిష్కరించి, నగరాన్ని అభివృద్ధి చేయాలన్న తపన తనకుందన్నారు. 45 రోజులుగా కర్నూలులో ఉంటున్న తన ప్రత్యర్థి వైసిపి నాయకుడికి ఇక్కడి ఇబ్బందులు ఎలా తెలుస్తాయన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే కర్నూలు రూపురేఖలు మారిపోతా యన్నారు. కంపెనీలు ఇక్కడకు తీసుకొచ్చే సత్తా తనకుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని టిజి భరత్ కోరారు. ఎంఏ. షరీఫ్ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన ప్రజలను చూస్తుంటే టిజి భరత్ భారీ మెజారిటీతో గెలుస్తారని స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. ముస్లింల రిజర్వేషన్లపై వైసిపి రాజకీయాలు నమ్మొద్దన్నారు. వాజ్‌పేయి హయాంతో పాటు మోడీ హయాంలో సైతం టిడిపి ఎన్‌డిఎ భాగస్వామిగా ఉందన్నారు. ముస్లింలను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ ఇబ్బంది పెట్టలేదన్నారు. 4 శాతం రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన అంశమన్నారు. టిడిపి దీనికి కట్టుబడి ఉందన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి 44, 45, 46 వార్డుల ఇంచార్జీలు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.


టిజి భరత్‌కు గజమాల వేస్తున్న నాయకులు



మ్యానిఫెస్టో మోసగాడు చంద్రబాబు : మంత్రి బుగ్గన

- డోన్ పట్టణంలో జోరుగా మంత్రి బుగ్గన ప్రచారం
- టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ప్యాపిలి

మ్యానిఫెస్టో మోసగాడు చంద్రబాబు అని, కేంద్ర ప్రభుత్వం ముట్టుకోని కూటమి మేనిఫెస్టో అమలు సాధ్యమా అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. ఇంట్లో పెద్దన్న ఒప్పుకోకుండా ఆడపడచు లాంఛనాలు నిశ్చయించినట్లు మేనిఫెస్టో అమలు జరగదని పేర్కొన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మంత్రి బుగ్గన గిరిజనులతో ఆత్మీయ సమావేశం నిర్వహిచారు. డోన్‌లో కేంద్రీయ విద్యాలయం రావడం వల్ల ఎస్సీ, ఎస్టీ చిన్నారులకు ఎక్కువ మేలు జరుగుతుందన్నారు. ఐటిడిఆర్ ప్రాజెక్టు వలన ఎక్కువ మంది యువతకు ఉద్యోగవకాశాలు దక్కుతాయన్నారు. ఎపిలోనే ఆదర్శవంతంగా డోన్ ఐటీఐ హాస్టల్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. అనంతరం డోన్ పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌ను మంత్రి బుగ్గన సందర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని పరిశీలించారు. డోన్ నియోజకవర్గానికి సంబంధించిన వివరాలను సంబంధిత మండలాల ఎంఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. వేసవి నేపథ్యంలో ఓ ఫ్యాను తిరగకపోవడాన్ని గమనించి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. అంతకుముందు మంత్రి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సుందర్ సింగ్ కాలనీలో క్రైస్తవ మత పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంత్రి గెలుపునకు మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాచర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, డోన్ పట్టణంలోని 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసిపిలో చేరాయి. ఆ తర్వాత కాశీం వలి కట్టెల డిపో వీధి నుంచి మంత్రి ప్రచారాన్ని చేపట్టారు. ఫ్రిడ్జ్ ఇంతియాజ్ వీధి, సీపీఐ కార్యాలయ వీధి, చిగరమాను పేట మసీదు వీధి, 17వ వార్డు పిండి జిన్ను వీధి ప్రాంతాల మీదుగా వెంకటాచలం ఫంక్షన్ హాల్ వైపు వరకు ప్రచారం చేపట్టారు. అందరూ కలిసి ఏకతాటిపై నిలిచి ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించడంలో సైనికుల్లా పని చేయాలని మంత్రి బుగ్గన కోరారు.

బేతంచర్ల : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుగ్గన సోదరుడు (చిన్నాయన కీర్తిశేషులు బుగ్గన మురళీధర్ రెడ్డి తనయుడు) బుగ్గన సంజీవరెడ్డి, మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి, అల్లుడు అనిరుద్దిన్ రెడ్డిలు బేతంచెర్ల పట్టణం, గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ముద్దవరం గ్రామంలో బుగ్గన సంజీవరెడ్డి, కొత్తపల్లి, బుక్కాపురం గ్రామాలలో బుగ్గన అర్జున్ రెడ్డి, అనురుద్దీన్ రెడ్డి, అంబాపురం, హెచ్ కొట్టాల గ్రామంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డిలు ప్రచారం చేపడుతూ ఎమ్మెల్యేగా బుగ్గనను, ఎంపీగా పోచ బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మిరెడ్డి, సిహెచ్ చలం రెడ్డి, కుంచె తిరుమలేశ్వర్ రెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మురళీకృష్ణ, నాగరాజు, రామస్వామి, చంద్రమోహన్ రెడ్డి, కోడే వెంకటేశ్వర్లు, గుమ్మగల రాజు, మునేశ్వర్ రెడ్డి, కుమార్ రెడ్డి, ఎద్దుల అన్న, మద్దిలేటి మద్దయ్య, శ్రీనివాసులు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డోన్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన

జగన్‌తోనే ప్రతి ఇంటికీ లబ్ధి : బుట్టా రేణుక

ప్రజాశక్తి - గోనెగండ్ల

వైసిపి హయాంలో ప్రతి ఒక్కరూ జగన్ సంక్షేమాన్ని అనుభవిస్తున్నారని, ప్రతి గడపకూ లబ్ధి చేకూర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. సోమవారం మండలంలోని ఎన్నేకండ్ల, ఐరన్ బండ గ్రామాల్లో రోడ్డు షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి సంక్షేమ, అభివృద్ధి పాలన తిరిగి కొనసాగాలంటే, గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేసుకుని, డ్రెయినేజీ, తాగునీరు, సిసి రోడ్లు ఏర్పాటు చేసుకుని పూర్తిస్థాయిలో గ్రామాభివృద్ధి కోసం జగన్మోన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, కర్నూలు ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు బిఆర్.బసిరెడ్డి, టి.బందే నవాజ్, ఎన్నేకండ్ల వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఐరన్‌బండ మునీశ్వర రెడ్డి, ఉపేంద్ర, నరసన్న, మురళీ నాయుడు, దొరబాబు నాయుడు, కృష్ణమ నాయుడు, కాశీరెడ్డి, కె.పద్మనాభం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బుట్టా రేణుక

నమ్మకద్రోహంలో బాబు నెంబర్‌వన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేయడంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెంబర్ వన్ అని వైసిపి నంద్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. సోమవారం నంద్యాల ఓల్డ్ టౌన్‌లోని నాలుగో వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమన్, మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసాలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, హుమయున్, సలాం, అక్బర్, టిపు అక్బర్, రసూల్, మాలిక్,వలి, హుస్సేన్ రెడ్డి, రామయ్య, సిద్ధం మహేష్, సుహేల్, సుమ శ్రీ రవి, కుమార్, త్రి వీధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని వాసినైన తాను అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ కోరారు. సోమవారం పట్టణంలోని బీరప్పకాలనీ, మైనారిటీ కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, తెల్వడి, మహావీర్ కాలనీ, చౌకిమట్టం, ఎన్‌టిఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చిన్న హరివాణం, చిన్న గోనెహాలు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాగునీటి ఎద్దడి రాకుండా మరో ఎస్‌ఎస్ ట్యాంకు నిర్మాణం చేపడతామని తెలిపారు. దశాబ్ద కాలంగా ఆదోనిలో రెండు కుటుంబాలు మాత్రమే ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఆదోని అభివృద్ధిని విస్మరించాయని విమర్శించారు. తనను ఎమ్మెల్యేగా ఆదరిస్తే పట్టణంలో రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేయిస్తామన్నారు. పట్టణ విస్తరణకు రూపకల్పన చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, సిపిఐ నాయకులు సుదర్శన్, కల్లుబావి రాజు, సిపిఎం నాయకులు తిప్పన, నాగేంద్ర ఉన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని 45వ వార్డు కేబుల్ దాసు అలియాస్ ప్రభుదాస్, వారి మిత్ర బృందంతో కలిసి సుమారు 150 మంది సోమవారం ఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో వైసిపిలో చేరారు. నేడు జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమం చూసి ఆకర్షితులై ఇంతియాజ్ పరిపాలన అనుభవంతో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో కర్నూలు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ ప్రభుదాస్‌కు, వారి మిత్ర బృందానికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కర్నూలు అభివృద్ధి చేయడంలో వీరి సహకారాలతో ముందుకు వెళ్తామని చెప్పారు.


వైసిపి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్

గందరగోళంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- బ్యాలెట్ పేపర్ల కోసం ఎదురు చూపు
- సక్రమంగా లేని ఓటరు జాబితా
- ఇబ్బందులు పడిన ఉద్యోగులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గందరగోళంగా మారింది. ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు సమాచారం ఇచ్చే నాధుడు లేక మండుటెండల్లో విలవిలలాడారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆయా నియోజకవర్గాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. సోమవారం నుండి బుధవారం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సాగుతుంది. మొదటి రోజు నంద్యాల జిల్లాలోని బనగానపల్లె, నంద్యాల తదితర ఫెసిలిటేషను కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి వెళ్లిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వారి ఓట్లు ఆయా కేంద్రాల వద్ద లేకపోవడంతో అవాక్కయ్యారు. నంద్యాలలోని గిరినాథ్ సెంటర్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో బ్యాలెట్ పేపర్‌లు తక్కువ రావడంతో ఓటు వేసేందుకు ఉద్యోగులు పడిగాపులు కాశారు. స్థానిక రిటర్నింగ్ అధికారి, జెసి దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నించిన ఉవారిని జెసి సిబ్బంది అడ్డగించడంతో పాటు సరైన సమాచారం ఇవ్వలేదని ఉద్యోగులు ఆందోళన చెందారు. ఉదయం 9:30 గంటలకు పిలిపించి అరగంట ట్రైనింగ్ ఇచ్చారని, 11 గంటల నుండి ఓటు వేయడం కోసం పడిగాపులు పడాల్సి వచ్చిందన్నారు. 3 గంటల నుండి ప్రారంభం కావాల్సిన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కూడా ఆలస్యమయిందని ఉద్యోగులు వాపోయారు. ఓటింగ్ ప్రక్రియ చేపట్టే పిఒలు సౌకర్యాలు సమకూర్చడంలో విఫలమయ్యారనే అభిప్రాయం ఉద్యోగుల నుండి వ్యక్తమవుతోంది. చివరకు భోజనంకు వెళుతున్న రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్‌ను కలవగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరు ఓటు వేసేలా చర్యలు తీసుంటామన్నారు. **బనగానపల్లె :** పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు వచ్చిన అధికారులు జాబితా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తహసిల్దార్ పాత కార్యాలయం ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు కేంద్రాలలో ఓట్లు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు సరైన సమాచారం, ఓటర్ల జాబితా సక్రమంగా లేకపోవడంతో ఉద్యోగులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరిగి ఎండకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి క్యూలైన్‌లో ఉన్న ఓటు వేసే దగ్గర జాబితాలో పేర్లు లేవని అధికారులు తెలపడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సంఘం అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు సరైన చర్యలు తీసుకోకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బ్యాలెట్ పేపర్ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులు

జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- తొలి రోజు 32.5 శాతం నమోదు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు. ఆళ్లగడ్డ, బనగానపల్లె, నంద్యాలలో జరిగిన ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాత్రి 7 గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో మొత్తం 5,511 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు (32.5 శాతం) తెలిపారు. ఈ నెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి- దేవనకొండ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి తెలిపారు. సోమవారం మండలంలోని కె.వెంకటాపురం, బుర్రకుంట, కరివేముల, కప్పట్రాళ్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రధాన రహదారుల గుండా వైసిపి నాయకులు కోట్ల హరి చక్రపాణి రెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర కార్మిక మంత్రి గుమ్మనూరు జయరామ్ మండల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు. మంత్రి కుటుంబం అసాంఘిక కార్యకలాపాల నిర్వహణతో ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పచ్చచొక్కాలకే పరిమితమవుతాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా కాలువల ద్వారా గుండ్లకొండ, బంటుపల్లి, కె.వెంకటాపురం, బుర్రకుంట గ్రామాలకు తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జడ్‌పిటిసి కిట్టు, మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, నిజాలు రెడ్డి, నారాయణరెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, రాజా రెడ్డి, దివాకర్ నాయుడు, లుముంబా, నాయకులు రాజన్న, టోపీ యూసుఫ్, కొత్తపేట బాబు, మద్దిలేటి, కబీర్, ఆనంద్, రామాంజినేయులు, చంద్రన, శంకరయ్య, ఎల్‌కె.శ్రీను పాల్గొన్నారు.


ప్రచార వాహనంపై మాట్లాడుతున్న విరుపాక్షి

కాంగ్రెస్‌తోనే సాగు, తాగునీటి సమస్య పరిష్కారం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ దొర

ప్రజాశక్తి - కౌతాళం

కాంగ్రెస్‌తోనే సాగు, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ దొర తెలిపారు. సోమవారం మండలంలోని అగసలదిన్నె, జుమ్మాలదిన్నె, లింగాలదిన్నె, కాత్రికి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు అందిస్తామని తెలిపారు. టిడిపి, వైసిపిలు దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక : మండలంలోని లింగాలదిన్నె, బాపురం గ్రామాల నుంచి 25 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, రాముడు, గోపాల్, చిన్న బాబు, హనుమయ్య, వీరేష్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపిని గెలిపించండి : మాణిక్యరాజు

ప్రజాశక్తి - కోసిగి

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పారిపాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైసిపి మండల సీనియర్ నాయకులు మాణిక్య రాజు కోరారు. సోమవారం కోసిగి 3వ వార్డులోని ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ కుల, మత, పార్టీ భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. గత టిడిపి పాలన, ప్రస్తుత వైసిపి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు రాజేష్, తాయప్ప, బుజ్జి, తిక్కయ్య, రాముడు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తుమ్మలూరులో వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పాములపాడు : పాములపాడు మండలంలోని తుమ్మలూరు గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర రెడ్డి, సర్పంచ్ వరప్రసాదరావులు వైసిపికి ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగనన్నకే ఓటు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కలప, వెదురు వేలం

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం అటవీ కార్యాలయం ఆవరణంలో సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలోకలప, వెదురు వేలం పాటలు సోమవారం నిర్వహించారు. అటవీ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు మాట్లాడుతూ ఈ వేలం పాటల్లో 16 టేకు దుంగలు, నీలగిరి, సండ్ర, చిండుగా తదితర జాతులకు చెందిన 42 దుంగలు, రెండవ తరగతి వెదుర్లు 40, మూడవ తరగతి వెదుర్లు 200, ఎంకేఏస్ వెదురు 1500కు వేలం నిర్వహించగా రూ. 34,600 అటవీ శాఖకు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

అత్తను చంపిన అల్లుడు

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని అయ్యపు రెడ్డి కాలనీలో చల్లా లక్ష్మీదేవి(47)ని ఆమె అల్లుడు డోన్ మండలానికి చెందిన ఉడుములపాడు గ్రామానికి చెందిన తలారి రాజేష్ కర్రతో కొట్టి చంపిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు.. తాగుడుకు బానిసై కూతురును నిత్యం వేధిస్తూ వుండటంతో చల్లా లక్ష్మీదేవి తన కూతురిని కాపురానికి పంపలేదు. ఈ కారణంతో అత్తను అల్లుడు కర్రతో తలమీద కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

144 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఢీకొట్టాల మెట్ట దగ్గర 144 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డి కొట్టాల గ్రామానికి చెందిన పగిడాల వీర మధు మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తుండగా సిబ్బందితో దాడి చేశామన్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

డాక్టర్ ధనుంజయ జీవితం ఆదర్శనీయం : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు డివిజన్‌లో సిపిఎం ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించిన కామ్రేడ్ డాక్టర్ ఏ.ధనుంజయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్‌లో డాక్టర్ ధనుంజయ 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రెండు రూపాయలకే వైద్య సేవలు అందిస్తూ, మరోవైపు సిపిఎం ఉద్యమ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. ఆత్మకూరు మండలంలోని శ్రీపతిరావుపేట, బాపన తాపురం, కరివేన, పాములపాడు మండలంలో చెలిమిళ్ళ, భానుముక్కలలో ఇళ్ల స్థలాల పట్టాలు సాధన పోరాటంలో కీలకపాత్ర పోషించి పేదలకు పంపిణీ చేయించారన్నారు. నేటితరం పోరాటాలకు ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్ర, నాగేశ్వరావు, వీరన్న, రాజేష్, మాబాష, మియాస, సామెలు, రమణ, రాము, సీను, అస్లాం, ఉసెనాలం తదితరులు పాల్గొన్నారు.



ధనుంజయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఇండియా వేదిక అభ్యర్థులు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల మండలంలోని కొరటమద్ది, తిరుపాడు, గడిరేవుల, చిందుకూరు, గ్రంధివేముల, పెసరవాయి, కరిమద్దల గ్రామాలలో ఇండియా వేదిక పాణ్యం ఎమ్మెల్యే సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్, నంద్యాల ఎంపీ అభ్యర్థి జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్‌లు సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చి రైతులను రోడ్డున పడేసిందన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి కూడా మోడీకి అనుకూలంగా వ్యవహరించి రైతులను, పేదలను, రైతు కూలీలను, కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. కావున ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులైన తమను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గెలిస్తే దేశవ్యాప్తంగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీలో పేద ప్రజల వాణి వినిపించాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర రావు, రత్నమయ్య, రణధీర్, సిఐటియు నాయకులు లక్ష్మణ్, బాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న గౌస్ దేశాయ్, లక్ష్మీ నరసింహ యాదవ్

వైసిపితోనే దళితుల అభివృద్ధి : దిలీప్ రాజు

ప్రజాశక్తి - కొత్తపల్లి : దళితుల అభివృద్ధి వైసిపికే సాధ్యం అవుతుందని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ రాజు అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, చిన్నగుమ్మడాపురం, సింగరాజు పల్లె, శివపురం, ఎదురుపాడు, కొక్కెరంచ, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్‌కు, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు ఎస్సీలందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మాడపురం సర్పంచు నక్క విజయ కుమార్, నందికొట్కూరు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చరణ్, దళిత సీనియర్ నాయకులు వెంకటేష్, ఏసన్న ఓబులేసు వెంకటేష్ దాసు అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్ప

ప్రజా సంక్షేమాన్ని చూసి ఓట్లు వేయండి : ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సంక్షేమ పథకాలు ప్రజలు పొందుతున్న లబ్ధిని చూసి ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో వైసిపికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిలు కోరారు. సోమవారం బండి ఆత్మకూరు, ఎర్రగుంట్ల గ్రామాల్లో మాజీ మండల అధ్యక్షుడు దేసు వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచి రాజం రెడ్డి, ఉపసర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, సీమ సుబ్బారెడ్డి, వైసిపి యువ నాయకుడు దీప్ కాంత్ రెడ్డి, సుజాతమ్మ, సర్పంచి ఎరుకల సంధ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్షేమం, ఫీజు రియంబర్స్మెంట్, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీసిడిపిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జమాల్, ఎర్రగుంట్ల నాయకులు పుల్లారెడ్డి, కే ప్రసాద్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఏప్రిల్ 29వ తేదీ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించని కారణంగా ఫీల్డ్ అసిస్టెంట్ టి.సుభాష్‌ను విధుల నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీశైలం అసెంబ్లీ ఎన్నికల బరిలో వున్న శిల్పా చక్రపాణి రెడ్డి ఎన్నికల ప్రచారం కారణంగా గత నెల 29న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పనులు నిలుపుదల చేసి ప్రజల జీవనోపాధికి ఆటంకం కలిగించిన నేపథ్యంలో విధుల నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అభివృద్ధి చేశాం.. మరోసారి ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, ఈ ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, వైసిపి ఆళ్లగడ్డ అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి(నాని) ఓటర్లను కోరారు. సోమవారం ఆళ్లగడ్డ మండలంలోని అహెూబిలం, దొరకొట్టాల, ఆర్.కృష్ణాపురం, బాచేపల్లె, మర్రిపల్లె, మిట్టపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఆళ్లగడ్డ అసెంబ్లీ నుంచి తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, జడ్పిటిసి రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాదవాడ నరసింహ రెడ్డి, మర్రిపల్లె తులసీశ్వర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక : ఆళ్లగడ్డ మండలం మర్రిపల్లె గ్రామంలో 10 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. పంజగల శివశంకర్, లక్ష్మీ నారాయణ, రామ్మోహన్ వీరి అనుచర వర్గం గంగుల నాని సమక్షంలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : మాండ్ర

ప్రజాశక్తి - మిడతూరు

టిడిపితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాస్ పేట బన్నూరు దేవనూరు చింతలపల్లి గ్రామాల్లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలమందలపాడు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా చౌటుకూరు, బన్నూరు, దేవనూరు, చింతలపల్లి, సుంకేసుల, జలకనూరు, తలమూడి గ్రామాల గుండా సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ నెల 13న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్యకు, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి శివరాం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జాకీర్ హుస్సేన్ నాగేంద్ర రామ్ గురుడు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో బ్యాలెట్ నమూనాతో టిడిపి ఇంటింటి ప్రచారం : మండలంలోని వీపనగండ్ల గ్రామంలో టిడిపి నాయకులు మనోహర్ రెడ్డి కార్యకర్తలతో బ్యాలెట్ నమూనాతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్యకు, ఎంపీ అభ్యర్థి శబరికు రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు శంకర్ ఏసన్న సామన్న కర్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు మనోహర్ రెడ్డి



ఇంజేటి నాగిరెడ్డికి టిడిపి కండువా కప్పుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బాబు సమక్షంలో టిడిపిలోకి ఇంజేటి నాగిరెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంటకు చెందిన వైసిపి నాయకులు ఇంజేటి నాగిరెడ్డి సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలో టిడిపి తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట సిపి శ్రీనివాస్ రెడ్డి (వాసు) ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు పాణ్యం పర్యటనలో భాగంగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద ఇంజేటి నాగిరెడ్డి, వారి అనుచరులు చంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఎన్నికల్లో ఆళ్లగడ్డలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, సిపి శ్రీనివాస్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు.

వైసిపిలోకి భారీగా చేరికలు

ప్రజాశక్తి - బేతంచెర్ల : డోన్ మండలంలోని లక్ష్మిపల్లి, హుసేనాపురం ధర్మవరం, ఎద్దుపెంట, తారకరామ నగర్, ఇందిరానగర్, రాచర్ల, లచ్చుంపల్లి గ్రామాల నుండి దాదాపు 300 మందికి పైగా సోమవారం వైసీపీలో చేరారు. వారికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి బుగ్గన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు గ్రామాలు వైసిపిలోకి చేరి పార్టీని బలోపితం చేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నామన్నారు.

ఇందిరానగర్‌లో బుడ్డా వైష్ణవి రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - ఆత్మకూరు : శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డికి మద్దతుగా సోమవారం ఆత్మకూరు పట్టణం ఇందిరా నగర్‌లో దివంగత మాజీ ఎమ్మెల్యే బుడ్డా సీతారామి రెడ్డి కుమార్తె బుడ్డా వైష్ణవి రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

జగన్ ప్రజల పొలాలను లాక్కుంటారు : అఖిలప్రియ

ప్రజాశక్తి - చాగలమర్రి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో సిఎం జగన్ ప్రజల పొలాలను లాక్కుంటాడని ఆళ్లగడ్డ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం మండలంలోని మద్దూరు, పెద్దభోధనం గ్రామాలలో జనసేన నియోజకవర్గ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. అందరూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి శేఖర్ రెడ్డి బ్రహ్మం రమణారెడ్డి సేగ్న రెడ్డి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చింతలచెరువు, కొలుములపేట, పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. రోడ్డు షో నిర్వహించారు. **రుద్రవరం :** భూమా గెలుపే తమ లక్ష్యమని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు యర్రం ప్రతాపరెడ్డి, జంగా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపడుతూ మ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను భారీ ఆధిక్యంతో గెలిపించాలని వారు కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బిసికి మద్దతుగా ఎంఆర్‌పిఎస్ ప్రచారం

సంజామల : టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి మద్దతుగా సోమవారం మండలంలోని రెడ్డిపల్లి, ఆలవకుండ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిద్దె వెంకటరాముడు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు వెంకటరాముడు మాదిగ, శివ నారాయణ, శేఖర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ఓటర్ కార్డు ఉన్నా జాబితాలో పేరు గల్లంతు..

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన బాలగురెడ్డికి ఓటరు కార్డు ఉన్నా జాబితాలో పేరు లేదు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో తనకు ఓటు హక్కు ఉండేదని,ఈ ఎన్నికల్లో వచ్చిన ఓటర్ లిస్టులో తన పేరు లేకపోవడంపై రెవెన్యూ ఉద్యోగులను సంప్రదించగా సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ఎన్నికల అధికారులు ఇప్పటికైనా ఓటు కార్డు కలిగిన వారికి ఓటును హక్కును కల్పించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి : ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 4 ,5 వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లక్ష్మీనరసింహ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొహమ్మద్ షరీఫ్, నాయకులు అజీజ్, వడ్డే బలరాముడు , సీతారాముడు, కౌన్సిలర్ ధర్మారెడ్డి, పైపాలెం ఇనాయతుల్లా, 49 బన్నూరు జానీ, పెద్ద స్వామన్న ,తమ్మడపల్లె ఫ్రాన్సిస్, ఏసేపు, భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుడిని ఓటును అభ్యర్థిస్తున్న తోగూరు ఆర్థర్

వికలాంగుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - కొత్తపల్లి : అంగ వైకల్యంతో కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న వికలాంగుడి కుటుంబానికి మండలంలోని బట్టువారిపల్లె గ్రామ వైసిపి నాయకుడు మునిరంగ సోమ వారం రూ. 15 వేలు ఆర్థికసాయం అంద జేశారు. ఆయన మాట్లాడుతూ కురుమూర్తి పోలీయో వల్ల వచ్చిన అంగవైకల్యంతో బాధ పడుతున్నాడని, నలుగురు కుమార్తెలు కూడా ఉన్నారన్నారు. విషయం తెలుసుకున్న వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ట్రైసైకిల్ కొనుగోలు కోసం ఆర్థిక సహాయంగా రూ.15 వేలు అందించారని చెప్పారు.

విద్యార్థులు పుస్తకాలు, వార్తాపత్రికలను చదవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల : విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను, వార్తాపత్రికలను చదివి విజ్ఞానాన్ని పెంచు కోవాలని గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ సూచించారు. సోమవారం పగిడ్యాల గ్రంథాల యంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేసుకోకుండా విద్యార్థులు గ్రంథా లయాలకు వచ్చే అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆమె విద్యార్థులకు బామ్మ చెప్పిన బంగారు నీతి కథలు, కుందేలు తెలివి అనే కథలను చదివించి వాటి అర్థం వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శారద స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

Annexure-27
FORMAT C-1
Declaration about Criminal Cases
(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **AKHILA PRIYA BHUMA,** H.No. 8-1-65, TB Road, Allagadda, Nandyal Dist.
Name of Political Party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent "here)
Name of the Election : **A.P. Assembly General Elections - 2024**
Name of the Constituency : **134 - Allagadda Assembly Constituency**

I, BHUMA AKHILA PRIYA (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. And dated	Status of case(s)	Section(s)of Acts concerned and brief description of offence(s)
1	Trial will be commenced before JFCM Court, Allagadda	1) Crime No. 33/2024 of Sirvella Police Station, Sirvella Dated:1st week of April-2024	No Charge sheet is filed till now and Pending	Section 188, 153 r/w and 34 of IPC Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections.
2	Bindover case before executive magistrate, Sirivella.	2) Crime No. 28/2024 of Sirvella Police Station, Sirvella Dated: 1st week of April-2024	Pending	Section 151 of Cr.P.C . Preventive arrest No charge as it is Bind over case
3	Trial will be commenced before JFCM court, Koilakuntla.	Crime No. 24/2024 of Uyyalawada Police Station, Uyyalawada, Dated:28-03-2024	No Charge sheet is filed till now and pending	Section 171 and 188 of IPC Disobedience to order promulgated by public servant and giving provocation with intent to cause riot Violation of model code of conduct of Elections
4	Addl JFCM Court, Nandyal	Crime No. 140/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated: Not known	Pending	Section 153(a), 505, 188, r/w 34 of IPC. Promoting enemity statement conducting to public mischief disobedience order of public servant
5	Bindover case before executive magistrate, Nandyal.	Crime No. 133/2023 of Nandyal III town Police Station, Nandyal, Dated:09-09-2023	Pending	Sections 151 of Cr.P.C . Preventive arrest of commission of C.O. Bind over case
6	Asst Sessions Judge court, Nandyal	Crime No. 98/2023 of Nandyal Taluk Police Station, Nandyal, Dated:16-05-2023	Charge Sheeted and No summons received from the Hon'ble Asst. Sessions Judge Court, Nandyal and is Pending	Sections 324, 307, 120 (b) of IPC. Simple hurt, Attempt to commit murder by way of conspiracy
7	Bindover case before executive Magistrate, Allagadda.	Crime No. 7/2023 of Allagadda town Police Station, Allagadda, Dated: Not known.	Pending	Section 151 of Cr.P.C . Preventive arrest of commission of C.O. Bind over case
8	JFCM court, Allagadda	Crime No. 36/2022 of Allagadda town Police Station, Allagadda, Dated:17-03-2020	Charge Sheet filed and not yet numbered and is Pending	Sections 447, 384, 427, 120 (b) r/w 34 of IPC Criminal trespass Extortion, mischief criminal intimidation with conspiracy
9	Charge Sheeted and Numbered as PRC 36/2022. Of XI Addl. Chief Metropolitan Magistrate Court, Ranga Reddy District, Telangana.	Crime No. 6/2021 of Boyinapalle Police Station, Hyderabad, Dated:06-01-2021	Pending	Sections 147, 120(b), 452, 419, 341, 342, 506, 365, 324, 385, 395, 170, 467, 468, 471 and 420 of IPC r/w Section 149 of IPC. House trespass, conspiracy, cheating wrongful restraint Kidnap and forgery for cheating and cheating with common intension
10	Charge Sheeted and not yet numbered before 1st Addl. JFCM cum CID designated Court, Kurnool.	Crime No.23/2020 of A.P. CID -II, Kurnool, Dated: Prior to 12-05-2020	Pending	U/s 153 (a), 188, 505 (2), 506, 295 (a) of IPC, 54 DMA 2005. Provocation with intent to cause riot injury, place of worship with intent to insult the religion Violation of orders of Public servant, threatening with unparliamentary language ..
11	Eliminated me from the Charge Sheet filed by Chinna Chowk Police Station, Kadapa.	Crime No. 72/2020 of Chinna Chowk Police Station, Kadapa, Dated:not known	Pending	Sections 120(b), 115, 302 r/w 34 of IPC and Section 25 (1) (b)(b) of ARMS Act.. Attempt of murder with conspiracy and possession of illegal arms
12	Trial will be commenced before JFCM Court, Allagadda.	Crime No. 277/2020 of Allagadda town Police Station, Allagadda, Dated:16-12-2020	Pending	Sections 143, 188, 269, 341, r/w 149 of IPC. Disobedience of order of public servant Wrongful restraint and violating police code with common intention.

Sd/ AKHILA PRIYA BHUMA
Contesting Candidate Telugu Desam Party
134 - Allagadda Assembly Constituency



గార్గేయ పురంలో ప్రచారం నిర్వహిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్

అర్హులకు సంక్షేమ పథకాలు వైసిపితో సాధ్యం

ఇంటింటి ప్రచారంలో డాక్టర్ సతీష్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని వైసిపికే సాధ్యమని కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎ.సతీష్,కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మణిగాంధీ, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య అన్నారు. సోమవారం కర్నూలు రూరల్ మండలం గార్గేయపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందిదని, సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందాయని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పల్లెలు, పట్టణాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు.. గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దేనని అన్నారు. జగనన్న చేసేది మాత్రమే చెప్పుతాడని, చెప్పింది 100శాతం చేస్తాడని అన్నారు.. మొన్న విడుదల చేసిన మేనిఫెస్టో లోని అన్ని పథకాలను తప్పక నెరవేర్చి, పేదవాళ్లకు అండగా ఉంటాడని అన్నారు. చంద్రబాబు లాగా దొంగ హామీలు ఇచ్చి, ప్రజలని మోసం చేయమని అన్నారు. చంద్రబాబు చేసిన కుట్రల వల్ల నేడు అవ్వ , తాతలు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని కాబట్టి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం ఓటురూపంలో చెప్పాలన్నారు. కోడుమూరును అన్ని విధాలుగా జగనన్న నాయకత్వంలో అభివృద్ధి చేసుకుందామని, ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య, వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 13న ఎలక్షన్‌లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపిపి నెహమియా, జెసిఎస్ కన్వీనర్ సత్యం రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు డి వాసు, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, గార్గేయపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారును ఇంటికి సాగనంపాలి : లక్ష్మీనరసింహ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పాణ్యం నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఇంటికి సాగనంపాలని నంద్యాల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఇండియావేదిక అభ్యర్థులను గెలిపించాలని కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. పత్తి రైతులను మోసగించి డబ్బులు సంపాదించినటువంటి వ్యక్తి నంద్యాల పార్లమెంటు అధికార పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. ఐదేళ్లపాటు పార్లమెంట్లో ఒక్క సమస్య కూడా నియోజకవర్గంలో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. పదేళ్లపాటు పరిపాలించినటువంటి మోడీ రాష్ట్రానికి ఏమి చేసింది లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధన తో పాటు ఇతర విభజన హామీల అమలుకు కృషి చేస్తానని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పట్టించుకోలేదన్నారు.



కల్లూరు చెన్నమ్మ సర్కిల్ సభలో మాట్లాడుతున్న నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్

ప్రధానమంత్రిని అనేకసార్లు కలిసిన జగన్ మోహన్ రెడ్డి కేవలం తన కేసుల్లో నుండి బయటపడేందుకే కలిశారు కానీ రాష్ట్ర ప్రయోజనాలకు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

అఖిలప్రియను గెలిపించండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఈనెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అఖిలప్రియను గెలిపించాలని కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ సిపి శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని ఆర్.కష్ణాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట శివారెడ్డి, పాపిరెడ్డి, మనోహర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న జిలానీబాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా షేక్ జిలానీబాష గడప గడప ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు. షేక్ జిలానిబాషకు పలుచోట్ల ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తున్నారు. ప్రజల ఆశీస్సులు తమకు ఎప్పుడు ఉంటాయని ప్రజలు అభిమానంతో పూలమాలలతో పూల వర్షంతో కురిపిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మెండుగా అభిమానం చూపిస్తున్నారన్నారు. కర్నూలు నగరంలో త్రిముఖ పోటీ ఏర్పడుతుందని జిలానీ బాష తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి సానుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. కర్నూలులో కొండారెడ్డి బురుజు మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని సర్వే రిపోర్ట్ చెబుతుందన్నారు.



కర్నూలు నగరంలో ఇంటింటి ప్రచారంలో జిలానీ బాష

వైభవంగా యాగంటి పల్లకి సేవ మహోత్సవం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి పల్లకి సేవ మహెూత్సవం సోమవారం వైభవంగా జరిగింది. దేవస్థానంలో ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తోటా బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు పల్లకి సేవ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా ఆర్‌ఒల వద్ద ఉద్యోగుల జాబితా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో పనిచేసే పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ అంశంలో ఆందోళన చెందవద్దని పాణ్యం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ కోసం నంద్యాల జిల్లా ఆర్‌ఒలకు ఫామ్ 12 ద్వారా దరఖాస్తు చేసుకున్నా అందరికీ పోస్టల్ బ్యాలెట్ తో పాటు ఉద్యోగుల జాబితాను నంద్యాల జిల్లాకు ఎక్సేంజ్ ద్వారా పంపిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు లేదని చెబుతున్నారని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసిందన్నారు.. ఈ విషయంలో ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, నంద్యాల జిల్లాలోని ఆయా నియోజక వర్గాలకు సంబంధించిన ఆర్వోల వద్ద మొత్తం ఉద్యోగుల జాబితా (1221) ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. ఉద్యోగులు సంబంధిత ఆర్‌ఒల వద్ద కు వెళ్లి జాబితాను చెక్ చేసుకోవాలన్నారు. ఒకవేళ జాబితాలో పేరు లేకపోతే కర్నూలు నగరంలోని బి క్యాంప్‌లో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌కు 7 వ తేదీ వచ్చి దరఖాస్తును ఆర్‌ఒకు సమర్పించవచ్చని, ఎనిమిదవ తేదీ వారికి ఓటు హక్కు కల్పిస్తామని జెసి తెలిపారు.

పిపిఎస్ టిడిపికి మద్దతు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్: కర్నూలు పార్లమెంట్ ఎంపిఅభ్యర్థి గెలుపు, కర్నూలు అభివద్ధికి మలుపు అని ప్రజా పరిరక్షణ సమితి ప్రకటిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్షుడు కె బలరాం సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి అయిన బస్తిపాటీ నాగరాజుకు సీటు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

మంచి చేసే వారిని ఎన్నుకోండి

ప్రజాశక్తి-పత్తికొండ

ప్రజలకు మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం పత్తికొండ మండల పరిధిలోని కోతిరాల, కనకదిన్నె, కొత్తపల్లిచక్రాల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఉన్న పేద మహిళలందరికీ పక్షపాతం లేకుండా కులమత బేధం లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా జగనన్న పేదవారికి మేలు జరగాలని వారి అభివృద్ధినే ముఖ్యమని మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ 98 శాతం అమలు చేశారన్నారు. అందుకే ప్రజల వద్దకు వచ్చి ఓటు అడిగే హక్కు ఐసిపి ప్రభుత్వానికి ఉందని , మరొకసారి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,కోతిరాళ్ళ సర్పంచి ఆంజనేయ, పత్తికొండ వైస్ ఎంపిపి బలరాం, చక్రాల సర్పంచి శ్రీరాములు , వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజ్యాంగం అమలు కావాలంటే మోడీ గద్దె దిగాల్సిందే

- ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ.బేబి

ప్రజాశక్తి - ఆదోని

మహనీయులు రూపకల్పన చేసిన రాజ్యాంగం ఈ దేశంలో అమలు కావాలంటే ప్రధానమంత్రి మోడీని గద్దె దింపాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ విద్యా శాఖ మాజీ మంత్రి ఎంఎ.బేబీ తెలిపారు. సోమవారం ఆదోని పట్టణంలోని రెడ్డి హాస్టల్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన సిపిఎం సానుభూతి పరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీ మంత్రి మూలింటి మారెప్ప, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎ.బేబీ మాట్లాడారు. ఈసారి 400 ఎంపీ స్థానాలు గెలుస్తామని.. రాజ్యాంగాన్ని మారుస్తామని.. ముస్లింల రిజర్వేషన్లు తొలగిస్తామని మోడీ చెప్పడం చూస్తుంటే ఎంత ప్రమాదంలో ఉన్నామో గమనించాలని తెలిపారు. మహాత్మ గాంధీని చంపిన ఆర్ఎస్ఎస్ భావజాలం నుంచి పుట్టిన వాడే మోడీ అని, అలాంటి వ్యక్తికి ఈ దేశాన్ని పాలించే అర్హత లేదని చెప్పారు. మతోన్మాదాన్ని పెంపొందిస్తూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని విమర్శించారు. దీనిని ఎదుర్కొనేందుకే లౌకిక పార్టీలన్నీ ఇండియా వేదికగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ విధానాలను పలు సందర్భాల్లో వ్యతిరేకించినప్పటికీ బిజెపిని ఎదుర్కోవాలంటే జోడి కట్టాల్సిన ఆవశ్యకత వచ్చిందని వివరించారు. రైతులకు రెండింతల ఆదాయం సమకూరుస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వ్యవసాయ చట్టాల పేరుతో మోసం చేశారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్న కనీసం పరిహారం కూడా ఇవ్వని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు విసిగి వేసారి పోయారని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ... బిజెపి పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పలేక రాముడి జపం చేస్తున్నారని విమర్శించారు. అది కూడా ఈ ఎన్నికల్లో కలిసి రాలేదని, రామ మందిరం కట్టిన ప్రాంతంలోనే పోలైన ఓట్ల శాతమే ఇందుకు నిదర్శమని తెలిపారు. ఐదేళ్లుగా జగన్మోహన్ రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకున్న అమిత్ షా అధికారంలోకి వస్తే జైలుకు పంపుతామనడం హాస్యాస్పదమన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను పంపి జగన్ ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ఐదేళ్లుగా ముస్లింల సమస్యలను పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ రిజర్వేషన్‌ను కొనసాగిస్తామని పేర్కొనడం రాజకీయ లబ్ధి కోసమేనని దుయ్యబట్టారు. ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి, వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మాజీ మంత్రి మారెప్ప మాట్లాడుతూ... మోడీ.. కేడి అని, ఎన్నికల్లో గెలిస్తే దేశం అధోగతి పాలవుతుందని తెలిపారు. మోడీని ఇంటికి సాగనంపాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పార్థసారధి పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని తెలిపారు. ఆదోని ప్రజలు మూడో వ్యక్తిని కోరుకుంటున్నారని, తనను కచ్చితంగా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజనాథ్ సింగ్ పర్యటన ఫెయిల్ అయిందని, ఇప్పటికే కూటమి అభ్యర్థి గుండెల్లో ఓటమి భయం మొదలైందని తెలిపారు.

సిపిఎం, సిపిఐ మద్దతుతో తాను కచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. డిసిసి అధ్యక్షులు బాబురావు, సిపిఎం నాయకులు రామాంజనేయులు, వెంకటేశులు, ఈరన్న, లక్ష్మణ్, లింగన్న, గోపాల్, తిప్పన, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, దిలీప్ ఢోకా, దేవిశెట్టి వీరేష్, డివైఎఫ్ఐ వీరేష్, వెంకటేష్, శ్రీనివాసులు, నాగరాజు, నాగేంద్ర, వీరారెడ్డి, కృష్ణమూర్తి, రామాంజనేయులు, పెద్దకడబూరు నాయకులు తిక్కన్న, పరమేష్ ఉన్నారు.



ఆదోని ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంఎ.బేబీ



ఇంటి వద్దనే ఓటు వేస్తున్న వృద్ధురాలు

ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఇంటి వద్దనే వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. శాసనసభకు, పార్లమెంటుకు ఈనెల 13న ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రభుత్వం నడవలేని వృద్ధులకు ఇంటి వద్ద ఓటింగ్ వేసే అవకాం కల్పించడంతో పలు గ్రామాలలో వృద్ధులు ఇంటివద్దె ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీస్ విభాగాల్లో పనిచేస్తున్న వారు మే 6, 7, 8వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎమ్మిగనూరు-144 నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మిగనూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 7, 8వ తేదీల్లో జిల్లాలో ఉన్న సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల విభాగాల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ ఫెసిలిటేషన్ సెంటర్లో నే ఓటు వేయాలన్నారు.. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, అనివార్య కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతే, ఏ నియోజక వర్గంలో ఓటు ఉంటే, ఆ నియోజకవర్గం ఆర్వో కు 6,7,8 తేదీల్లో ఫామ్ 12 దరఖాస్తు, ఎన్నికల డ్యూటీ ఆర్డర్లలను సమర్పించి, అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కూడా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలగనూరు కట్టకు మరమ్మతు చేయలేని అసమర్ధ వైసిపి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

అలగనూరు కట్ట కుంగిపోయినా మరమ్మతులు చేయలేని అసమర్ధ వైసిపి ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. సోమవారం బనగానపల్లె మండలం ఇల్లూరు, కొత్తపేట, కోయిలకుంట్ల మండలంలోని గుళ్ళదుర్తి, బిజనవేముల గ్రామాలలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలోబిసి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అలగనూరు కట్ట కుంగిపోయినా మరమ్మతులు చేయకపోవడంతో రైతులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలిపారు. ప్రారంభం చేసిన 16 నెలల్లో జోలదరాసి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించి మూడు సంవత్సరాలు అవుతున్న ఒక్క ఇటుకను కూడా పేర్చలేదని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతుల పొలాలపై రైతులకు హక్కులు ఉండవని, భూములను లాక్కుంటారని, ఈ చట్టం రైతులకు ఉరితాడుగా మారనుందన్నారు. బిజనవేముల గ్రామంలో వైసిపి నాయకులు మూసేసిన ఆర్ఒ ప్లాంట్‌ను గెలిచిన మూడు నెలలలో ప్రారంభిస్తామని తెలిపారు. నవరత్నాలతో నవ మోసాలు చేశారని, కరెంటు చార్జీలు, ఆర్‌టిసి చార్జీలు పెంచి సామాన్యల నడ్డి విరిచారని విమర్శించారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి జనార్దన్ రెడ్డి



గజమాలతో బిసి ఇందిరను సన్మానిస్తున్న అభిమానులు, కార్యకర్తలు

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం : బిసి ఇందిరారెడ్డి

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం, బీరవోలు, చెరువుపల్లె గ్రామాలలో ప్రజాగళం కార్యక్రమంలో బిసి ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

మురళీకృష్ణ సోదరి శైలజ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ సోదరి శైలజ పేర్కొన్నారు. సోమవారం కోడుమూరు పట్టణంలో కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి పి.మురళీకృష్ణకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడమే కాకుండా వంటగ్యాస్ ధరలను కూడా అదుపు చేస్తుందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో తన సోదరుడు మురళీకష్ణకు ఎంపీ అభ్యర్థి అయిన రాంపుల్లయ్య యాదవులకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. తెలుగుయువత నగర అధ్యక్షుడు శివప్రసాద్ ఆద్వర్యంలో 14వ వార్డు వైసిపికి చెందిన షేక్ బాబు, తెలుగుచందు, షేక్అబేద్, షేక్అక్బర్, మాలిక్, షేక్షాతో పాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో రాష్ట్రం అల్లకల్లోలం అయ్యిందన్నారు. అన్ని వర్గాలు నష్టపోయాయని, పన్నులు, విద్యుత్ చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వైసిపి పాలన చూసిన ప్రజలు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలన్నీ తీర్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. నగరంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. గౌండా, ఎలక్ట్రిసిటీ, ప్లంబర్ కార్మికులకు నిత్యం పని దొరికేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ప్రజలందరూ దీవించి ఎమ్మెల్యే చేయాలని కోరారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పనితీరు ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ అద్యక్షుడు అబ్బాస్, టిడిపి నాయకులు తెలుగు మహేష్, రఘునాథ్ సింగ్, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈరోజు కోడుమూరు నియోజకవర్గం గూడూరు నగర పంచాయతీలోని 18,19 మున్సిపల్ వార్డులలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ , కూటమి మేనిఫెస్టో గురించి వార్డు ప్రజలకు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్